




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 14, జూన్, 2025







# అటవీ శాఖకు 'కృష్ణ' ఓ వరం

- అకుంఠిత దీక్ష... బాధ్యత పట్ల నిబద్ధతే ఆయన గుర్తింపు
- ఏ చిన్న తప్పు జరిగినా శిక్ష తప్పదు.
- అధికారులు దృష్టి పెడితే కొందరికి వేటు తప్పదు.
- అడవి తల్లిని కాపాడేందుకు 24/7 రెడీ...!

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- ఎవరు పేరు చెబితే ఉద్యోగులు, సిబ్బంది గుండెల్లో రైళ్లు పరుగెడతాయో... తప్పు, ఒప్పు చేయడానికైనా వంద సార్లు ఆలోచించుకుంటారో... ఆయన పేరు వినబడగానే ఉలిక్కి పడతారో.. ఆయనే నూతన జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) కృష్ణ గౌడ్ అనే పేరు వినపడుతోంది. అందుకే ఆయన ఆ శాఖకు దేవుడిచ్చిన వరం అనుకున్నా తప్పేమి లేదని ఆయన స్వభావం తెలిసిన వారు చెబుతున్నారు. ఆ అధికారీ దృష్టి పెడితే సిబ్బందికి ఉచ్చు బిగుస్తోందా... అనే విధంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం చేయాలంటే ఉలిక్కిపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిందేనని పలువురు జంకుతున్నారు. వందల హెక్టార్లు అడవిని కాపాడాం కదా... వారి ద్వారా చిన్న తప్పు జరిగినా శిక్ష తప్పదు... అలాగే బదిలీలు జరిగే ముందు కొంతమంది అధికారులకు వేటు తప్పదనే విధంగా ఆయన వ్యవహార శైలి పలువుర్ని విస్మయానికి గురి చేస్తోంది. అనునిత్యం జిల్లా అటవీశాఖ అధికారి శాటిలైట్ ద్వారా పర్యవేక్షణ నిఘాలో తమ అడవి తల్లిని కాపాడేందుకు 24/7 రెడీగా ఉన్నారు ఆ శాఖ బాస్ కృష్ణ గౌడ్. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అశ్వాపురం రేంజ్‌లో బీట్ ఆఫీసర్ నుండి రేంజ్ ఆఫీసర్ వరకు ఉద్యోగం చేయాలంటే ఉలిక్కిపడుతున్నారు.

2లో




# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల

- నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు
- రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల

వివరాలు 7లో..




# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -13 : ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

2లో






# పాల్వంచలో దొంగల హల్చల్



3లో

# "సూర్య" కథనానికి రెవెన్యూశాఖ స్పందన

సర్వే నంబర్ 143 లో సర్వే మ్యాప్ తయారీకి సిద్ధం

త్వరలో నివేదిక పంపిస్తాం:-అధికారులు



కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా

7లో

# అటవీ శాఖకు 'కృష్ణ' ఓ వరం

మొదటి పేజీ తరువాయి



రేంజ్ పరిధిలో ఇరవెండి సెక్షన్లో పదుల సంఖ్యలో బీట్, సెక్షన్, డీఆర్ఓలు, రేంజర్లు, బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, సస్పెన్షన్ కు గురికావడం, చార్జిషీట్లు, మెమోలు తప్పడంలేదు. జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ దృష్టి మొత్తం అడవుల సంరక్షణ మీదనే ఉంటోంది. ఉద్యోగ బాధ్యతలు రకరకాలుగా తమ విధుల్లో భాగస్వామ్యులవుతారు. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీశాఖ అధికారి, నిరంతరం అడవుల సంరక్షణ, అటవీ సంపద, సిబ్బంది పని తీరు, నిత్యం ఎప్పుడూ కూడా పర్యావరణం మీదనే దృష్టిసారిస్తారు. ఆయన పనితీరు చెప్పాలంటే ఆశ్చర్యమనిపిస్తుంది. ఉదయం లేవగానే అందరూ వ్యక్తిగత పనులు బిజీగా ఉంటారు. కానీ అధికారి సాటిలైట్, టైం లైన్ మ్యాపు ఆధారంగా అడవి ఎక్కడ అగ్నికి ఆహుతికి గురవుతుందోనని ఆ ప్రాంతాన్ని గుర్తించి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఓ జిల్లా అధికారిక అకుంఠిత దీక్షతో ప్రత్యేక బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటే ఆయన కృషిని ప్రతి ఒక్కరూ కొనియడాల్సిందే.

### ఓ చిన్న తప్పుకి బీట్ ఆఫీసర్ కి శిక్ష తప్పలేదు :

ఇరవేండి బీట్ ఆఫీసర్ గా విధులకు హాజరైన లఘుపతి రెండు నెలల్లోనే ఒక హెక్టర్ భూమిని ఇగురు కొట్టినందుకు ఆ విషయం అధికారికి ఫిర్యాదు అందడంతోనే ఆ ప్రాంతాన్ని పరిశీలించడానికి జిల్లా అధికారి కృష్ణ గౌడ్ తో పాటు సబ్ డివిజనల్ అధికారి సిబ్బంది ఆ ప్రాంతాలకు చేరుకొని పరిశీలించి పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆ బీట్ ఆఫీసర్ కి సస్పెన్షన్ తప్పలేదు.

### 250 హెక్టార్ల అటవీ భూమి కాపాడినా... ఆ సిబ్బందికి తప్పని తిప్పలు

సత్యనారాయణపురం ఎఫ్ బి ఓ బాబురావు బీట్ పరిధిలో గత మూడు సంవత్సరాల సుమారు 250 హెక్టార్ల అడవి అన్యాక్రాంతమైన ప్రదేశాన్ని స్వాధీనం చేసుకుని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ఆ సెక్షన్లో ఆయన ఉద్యోగం మొదలు పెట్టినప్పుడు నుండి 500 ఎకరాల అటవీ భూమి ప్లాంటింగ్ జరిగే లోపు 9 మంది సెక్షన్ ఆఫీసర్స్ వివిధ రకాల కోణాలలో, సస్పెన్షన్స్, బదిలీలు, మెమొలు తో వేరే ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ సర్ తన ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించాలని పట్టుదలతో జిల్లాలోని మెరుగైన ప్లాంటేషన్ గా నిర్వహించి కాపాడినప్పటికీ, ఆ సిబ్బందికి కూడా చార్జిషీట్, మెమోలు తప్పలేదు.అడవిని కాపాడటం వారి బాధ్యత అనే, చిన్న అక్రమానికి సహకరించినా... నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై వేటు తప్పదంటోన్న ఉన్నతాధికారి.

### ఆయన దృష్టి పెడితే చాలు సిబ్బందికి ఉచ్చు...బిగుస్తోంది.

పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగితే లోకంలో ఎవరూ చూడడం లేదనుకుంటే సరిపోదని, అధికారి ఎవరు ఫిర్యాదు చేయకపోయినా అధునాతనమైన శాటిలైట్ మ్యాప్ ద్వారా పర్యవేక్షణ చేసినట్లయితే రేంజ్ పరిధిలో కొంతమంది సిబ్బందికి అనఅర్హత వేటు తప్పకపోవచ్చు. అధికారులకు బదిలీలులో భాగంగా వెళ్లిపోదాము అనుకునే లోపు ఉన్నతాధికారులు దృష్టి సాధిస్తే వారికి మెడకు ఉచ్చు బిగుస్తోంది. రాష్ట్రంలో ఏ రేంజి పరిధిలో లేనటువంటి అటవీ భూమి అన్యక్రాంతం, అక్రమాలు, అవినీతి, ఇక్కడే కనిపిస్తుంది, కింది స్థాయి సిబ్బంది రాజకీయ ఒత్తిళ్లకు, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు, మరికొందరు అక్రమలకు అవినీతికి సహకరించట్లేదని, కొందరు అధికారులు అవినీతికి తావు లేకుండా వ్యవహరిస్తుండటం వల్ల వారికి శాఖపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొన్ని సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో, ఈ ప్రాంతంలో ఉద్యోగం చేయాలంటే ఉలిక్కిపడుతున్నారు.

### అశ్వాపురం రేంజ్ పై కూడా దృష్టి సారించాలని ప్రజల వినతి :

రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవంలో భాగంగా అడవులు పెంపకాలు, అటవీ సంపదను కాపాడటం, వన్య మృగాల సంరక్షణ, కీలక అంశాలపై నిధులు కేటాయించి, అక్రమాకులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం, అటవి ప్రకారం, కఠినమైన శిక్షలు విధించి, తప్పుడు నివేదిక ద్వారా అటవీ భూములను స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని మండల ప్రజలు తెలియచేస్తున్నారు.(అశ్వాపురంల రేంజి పరిధిలో అవినీతి అన్యకాంతంప పూర్తి కథనులతో సూర్య సంచికలో త్వరలో)

# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# ఉద్యోగులకు సిఈఆర్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేయాలి

### జి.ఎం.కు మెమరాండం అందజేసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సి.ఈ.ఆర్.క్లబ్, కమిటీని ఏర్పాటు చేసి క్లబ్ మెంబర్స్ అందరికీ బహుమతులు అందజేయాయాలని ఐఎన్‌టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి మెమరాండం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ప్రతి ఉద్యోగి జీతం నుండి సి.ఈ.ఆర్.క్లబ్ ద్వారా రూ 10 లు కట్ చేయడం జరుగుతుందన్నారు. కట్ చేసిన ఈ డబ్బులు ద్వారా ప్రతి సంవత్సరం క్లబ్ మెంబర్స్ కి వస్తు రూపంలో ఉద్యోగులందరికీ గిఫ్ట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగంగా ఈ సంవత్సరం కూడా సి.ఈ.ఆర్.క్లబ్, కమిటీని ఏర్పాటు చేసి బహుమట్లు ఇవ్వాలని జీఎంను కోరినట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన జీఎం కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి గిఫ్ట్స్ ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# కార్మిక హక్కులు కాల రాస్తున్న కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

### టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 21, 22న నిజామాబాదులో జరిగే టియుసిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లందు గెస్ట్ హౌస్ బంగ్లాస్ వద్ద ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దబోయిన సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు రెండు దశాబ్దాలుగా వివిధ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారని, వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కార్మికుల వేతనాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే వెంటనే కార్మికుల వేతనాలు పెంచుతామని, కార్మికుల పర్మినెంట్ చేస్తామని అనేక హామీలు ఇచ్చినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారం. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం ఈ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. టియుసిఐ రాష్ట్ర ప్రథమ సభలు నిజామాబాదులో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో సంఘటిత అ సంఘటిత రంగ కార్మికులు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఏరియా నాయకులు శంకర్, మణెమ్మ, లోకేష్, మల్లేష్, కాంతి, శారద, లలిత, సురేష్, తార, ఉమేష్, రాధా, రోజా, విజయ్, సుజాత, రంజిత్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్లకు సంబంధించిన సీఎంపీఎఫ్ బాపతు 15% హడక్కు పేమెంటు క్రింద కటింగ్ ఐనా డబ్బుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ లో సింగరేణి ప్రైవేటు కాన్వేయన్స్ డ్రైవర్ల సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో చూడడానికి ఏసీ కార్లలో పని చేస్తున్నప్పటికీ చట్టబద్ధంగా రావలసిన వేతనాలు కానీ, సౌకర్యాలు కానీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల బిల్లులు చేయకుండా పెండింగ్ లో పెట్టిన వాటిని వెంటనే క్లియర్ చేయాలని, గత మూడు సంవత్సరాల నుండి కటింగ్ అవుతున్న సీఎంపిఎఫ్ వివరాలను తక్షణమే డ్రైవర్లకు తెలియ పరచాలని తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతినెలా 7వ తేదీ లోపు చెల్లించవలసిన వేతనాలు 15వ తేదీ తరువాతనే చెల్లిస్తున్నారన్నారు. సింగరేణి ట్రాన్స్ పోర్ట్ అధికారులు, వివిధ డిపార్ట్మెంట్ల ప్రధాన అధికారులు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అందరికీ హాస్పటల్ బుక్కులు, సీఎంపీఎఫ్ పేపర్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రైవేటు కాన్వేయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చేపట్టే కార్యక్రమాలలో డ్రైవర్లు అందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపు శ్రీను,రవి కుమార్, షరీఫ్,ఏ లక్ష్మి నారాయణ, రాంకి,సాగర్,రాజు,వంశీ, వెంకట్,సత్యం పాల్గొన్నారు.

# ఒడిశా గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి సీఎండీ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిన నేపథ్యంలో సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఒడిశా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబును గురువారం భువనేశ్వర్ లోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒడిశాలో సింగరేణి విస్తరణ చర్యలను ఆయనకు వివరించారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మైనింగ్ విషయంలో భువనేశ్వర్‌లో ఉన్న ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్-ఐఎంఎంటీ తో ఒప్పందం చేసుకున్న విషయాన్ని వివరించారు. దీనిపై రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు సింగరేణి సంస్థకు అభినందనలు తెలుపుతూ విస్తరణ చర్యలు మరింత కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం 14, జూన్, 2025

## మార్గదర్శినిలో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలలో నిలవడమే ప్రత్యేకత






మార్గదర్శిని నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** మార్గదర్శిని ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సంపాదించి పాఠశాలకు మంచి పేరు తేవడమే నిదర్శనంగా భావించాలని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు.పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ నూతన భవనాన్ని శుక్రవారం కోరం ప్రారంభించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను తీర్చిదిద్దగలిగితే వారు ఉన్నత శిఖరాలను అవరోధించడానికి చక్కని బాట ఏర్పడుతుందని, ఉపాధ్యాయులు విద్యతోపాటు క్రమశిక్షణను కూడా విద్యార్థులకు నేర్పించడం చాలా అవసరమని, తద్వార ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి వీలుంటుందని అన్నారు. ఇల్లందులో మార్గదర్శిని పాఠశాల నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థుల నుండి తక్కువ ఫీజు తీసుకోవడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు ఉచిత విద్య నేర్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవడమే ఈ పాఠశాల విద్యకు నిదర్శనమని తెలిపారు. ముందుగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలొ పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, కొంగర బ్రహ్మం, దమ్మాలపాటి నాగేంద్రబాబు, కృష్ణార్జున రావు, టెస్మా రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి ప్రసాద్, టెస్మా డివిజన్ అధ్యక్షుడు వెంకటస్వామి, హైదరాబాద్ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా. సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, హరిహర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గందే సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు సుదర్శన్ కోరి,అంకపాక నవీన్,కటకం పద్మావతి, టిడిపి నాయకులు ముద్రగడ వంశీ, సిపిఎం నాయకులు నభి, కాంగ్రెస్ పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ఆదాయం కోసం అందరూ కృషి చేయాలి

### మార్కెట్ కమిటీ సమావేశంలో చైర్మన్ బానోత్ రాంబాబు



**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి తో పాటు అధిక లాభాల కోసం పాలకమండలి కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. శు క్రవారం చైర్మన్ రాంబాబు అధ్యక్షతన జరిగిన మార్కెట్ కమిటీ పాలకవర్గం సమీక్ష సమావేశంలో సభ్యులు ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను ఆమోదించిన అనంతరం రాంబాబు మాట్లాడారు. మార్కెట్ కమిటీకి అధిక ఆదాయం వచ్చేలా పాలకవర్గంతో పాటు ఉద్యోగులందరూ కృషి చేయాలని, దళారుల నుండి రైతులను కాపాడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేయాలని ఆయన అన్నారు.కష్టకాలంలో రైతులను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ సమావేశంలో పాలకవర్గం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గంగమ్మ కాలనీలో అమ్మ మాట.. అంగన్వాడి బాట



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని గట్టుమల్ల గ్రామపంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో మూడు సంవత్సరాల నుండి పైబడిన పిల్లలను దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించాలని స్థానిక అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందించే పోషకాహారం, పిల్లలకు ప్రీ స్కూల్ కార్యక్రమాలు కథలు తెలుగు, ఇంగ్లీషులో బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పౌష్టికాహారం అందిస్తాం పాటలు బోధిస్తాం పిల్లలలారా రారండి అంగన్వాడీ బడులు మీవండిలి అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ ఎంఎస్ సి కమిటీ సభ్యులు, గర్భిణీలు బాలింతలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం





**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** భూ భారతి చట్టం ద్వారా రైతులు సమస్యల పరిష్కరించుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని పినపాక పట్టి నగర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభకు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రైతులకు మేలు చేసే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. దీని ద్వారా సంవత్సరాల నుండి పరిష్కారం గాని భూ సమస్యలను భూ భారతిచట్టంలో పరిష్కరించేందుకు అవకాశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని గుర్తు చేశారు. దీని ద్వారా వేల మంది రైతులు నష్టపోయారని తెలిపారు. అంతేకాకుండా అమాయక రైతుల భూములు కబ్జాలకు గురికావడం జరిగిందన్నారు. తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా రైతుల గ్రామాల్లో రెవిన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు భూముల వివరాలను దరఖాస్తు రూపంలో రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. రెవిన్యూ సదస్సుకు హాజరు గాని రైతులు నేరుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకున్నందుకు వెసులుబాటు కలిగిస్తున్నామన్నారు. భూ భారతి చట్టం ద్వారా నిర్వహించే రెవెన్యూ సదస్సుకు వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శిరీష, ఎంపీడీవో జమలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలినడకన మక్కాయాత్ర ముగించుకుని వచ్చిన జనాబ్ ఆబిద్‌కు ఘన సన్మానం





భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మైనారిటీ విభాగం

**ఇల్లందు, సూర్య ( మేజర్ న్యూస్)-** ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన ముస్లింల పవిత్ర స్థలం మక్కా కు ఇల్లందు పట్టణం నుండి కాలినడకన వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చిన జనాబ్ ఆబిద్ ను శుక్రవారం ఇల్లందు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ ముస్లిం మైనార్టీ వారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో జనాబ్ ఆబిద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మక్కా యాత్రను ఇస్లాం లో చాలా పవిత్రమైన యాత్రగా భావిస్తారని, ముస్లింలలో ప్రతి ఒక్కరు తమ జీవితకాలంలో ఒక్కసారి అయినా మక్కా కు వెళ్లి హజ్ యాత్రను పూర్తి చేయాలని భావిస్తారన్నారు. ఈ యాత్రకు ఇస్లాంలో చాలా ప్రాముఖ్యత ఉందని కొనియాడారు. ముస్లిం నగరాల్లో అత్యంత పవిత్రమైన మరియు ఇస్లామత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన స్థలం మక్కా యాత్రకు ఇల్లందు నుండి కాలినడకన చేరుకోవడం అనేది ఆధ్యాత్మిక విషయమని అన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఉంటేనే అత్యంత కఠోరమైన ఈ దీక్షను పూర్తి చేయగలరని దాదాపు మక్కా యాత్రకు చేరుకోవడం కోసం 7500 కిలోమీటర్ల తో పాటు మూడు దేశాలను చుట్టి మహమ్మద్ ప్రవక్త జన్మస్థలమైన మక్కాకు చేరుకోవడం అనేది చాలా గొప్ప విషయమని, వారికి అల్లాహ్ అనుగ్రహంతో వారిని వారి కుటుంబాలను సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత సిలివేరీ సత్యనారాయణ, 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఎస్ రంగనాథ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, చోటి మియా, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్,గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ,ఎస్.కె చాంద్ పాషా, సన రాజేష్,మాజీ కోషన్స్ సభ్యులు గాజి, మసూద్ రబ్, ఇల్లందు మండల యువజన నాయకులు భూక్యా సురేష్, నీలం రాజశేఖర్, లలిత్ కుమార్ పాసి,ఎస్.కె ఇమ్రాన్, ఇంతియాజ్, పరికపెల్లి రవి, సయ్యద్ బాబా, మీర్జా బేగ్,సర్వేష్, కమురుద్దీన్, ఇమ్రాన్, బాబా, జావిద్, కాజా, పాల్గొన్నారు.

## కలెక్టర్ కు తెలంగాణ ఉద్యమకారుల వినతి పత్రం అందజేత



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల కోరారు.ఈ మేరకు తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొపెసర్ కోదండరాం ఆదేశాల మేరకు మల్లెల రామనాదం ఆధ్యర్యంలొ భద్రాద్రి జిల్లా కలెక్టర్‌కి శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలపరిధిలో సబ్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్, రామాంజనేయ కాలనీ, రామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ పరిసర ప్రాంతాలలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల అసిస్టెంట్ ఇంజనీర్ జి .లక్ష్మి నరసింహ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవి చుంచుపల్లి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల చేయడం కారణంగా ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులు, నివాసాల వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

బూర్గంపాడు,సూర్య (మేజర్‌న్యూస్‌) – నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని సారపాక విద్యుత్ శాఖ ఏఈ జి ఉపేందర్ తెలిపారు. సారపాక పరిధిలో నూతనంగా 33 కేవీ లైన్ ఏర్పాటు , 33/11 కేవీ సబ్ స్టేషన్లో ఫీడర్ల అత్యవసర మరమ్మత్తులలో భాగంగా సారపాక-1,సారపాక-2 ఫీడర్ల పరిధిలో తాళ్ల గొమ్మూరు ,ముత్యాలమ్మ పేట, మసీదు రోడ్ సుందరయ్య నగర్ కండక్టర్ కాలనీ బొగ్గు సూరా, బూర్గంపాడు రోడ్ , బ్రిడ్జి రోడ్ ఏకశిలా టైలర్ ఏరియా శ్రీరాంపురం, రాజీవ్ నగర్, గాంధీనగర్, భాస్కర్ నగర్, గ్రామపంచాయతీ రోడ్డు ప్రగతి స్కూల్ ఏరియా బ్రిలియంట్ స్కూల్ ఏరియా మొదలగు అన్ని కాలనీలకు ఇరవెండి ఫీడర్ పరిధిలో ఇరవెండి మోతే గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు త్రాగునీరు, అవసరాలకు వినియోగించే నీటిని అత్యవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోని విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని బర్లగూడెంప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ శుక్రవారం చేశారు. గత సంవత్సర కాలంతో పాటుగా,ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో గల డ్రాప్ బివవుట్ విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారా ,లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల గృహాలను పరిశీలించారు. టేకులపల్లి మండలంలోని కొప్పురాయి నుండి బర్లగూడెం వరకు గ్రావెల్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, క్రాంతి,అంజి,కుమార్,శేఖర్, రాములు, జగపతి, కిషోర్, రావూరి సతీష్, రేఖా శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ టౌన్ లోని మార్కెట్ ఏరియా, గాంధీనగర్, కరకవాగు, టీచర్స్ కాలనీ,సీతారాం పట్నం సబ్‌స్టేషన్ పరిధిలోగల పాత పాల్వంచ, నవభారత్, పాలకోయ తండా తదితర ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్‌శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవి పాల్వంచ ఫీడర్ లైన్‌లో, 33/11కేవి పాల్వంచ, 33/11కేవి సీతారాంపట్నం సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు జరుగుతున్నాయని తెలిపారు. మరమ్మత్తుల చేయడం కారణంగా కావున ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతులు, నివాసాల వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఆల్ఫా సైఫిర్ మిత్రిన్ మందు పిచికారి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని పలు గ్రామాలలో మలేరియా నివారణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా గృహము లోపల పిచికారి చేసే ఆల్ఫా సైఫిర్ మిత్రిన్ అనే మందును సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు పిచికారి చేయడం జరిగిందని శుక్రవారం తెలిపారు. మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, బీసీ బాలుర హాస్టల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, కోయగూడెం ఆశ్రమ పాఠశాల, గంగారం ఆశ్రమ పాఠశాలల, గొత్తి కోయ గుంపులు ఉన్న సిద్ధారం, మొట్లగూడెం ,నాగారవు జోగు గ్రామాలలో మలేరియా నివారణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా గృహము లోపల పిచికారి చేసే ఆల్ఫా సైఫిర్ మిత్రిన్ అనే మందును పిచికారి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, దోమ పుట్టకుండా, కుట్టకుండా, సీజనల్ వ్యాధులపై మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ సత్యం, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది స్వప్న, సులోచన ,మానస, అరుణ కుమారి, స్రవంతి, ధనసరి రాంబాబు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో దొంగల హల్చల్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ పట్టణంలోని ఉన్న రాహుల్ గాంధీ నగర్ వద్ద జాతీయ రహదారి పక్కన శుక్రవారం అర్ధరాత్రి దొంగలు ఆంగోతు నరేష్‌కు చెందిన వాసు చికెన్ షాప్ లో చొరబడి షాప్ లో ఉన్న రూ .5వేల నగదు, సీసీ కెమెరా లు హార్డ్ డిస్క్ లు, మొబైల్ చార్జర్ లు, విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. అంతేకాకుండా చికెన్ షాప్ లోని నీ జర్నీ ఫర్నిచర్ ని ఇతర వస్తువులను దుండగులు ధ్వంసం చేసి పారిపోయారు. గతం లో ఇదే రాహుల్ గాంధీ నగర్ లో అనేక సార్లు దొంగలు ముఠా ఒక ఆటో, ద్విచక్ర వాహనాలు చోరీ కు పాల్పడ్డారు. అయినా ఎవరు దీనిమీద పట్టించు కోకపోవడంతో దొంగలు రెచ్చిపోతూ మరల దొంగత నాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం ఈ సంఘటన జరగడంతో రాహుల్ గాంధీనగర్ ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. పోలీసులు స్పందించి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని దొంగలను గుర్తించి కఠిన చర్యలు కోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ సంఘటనపై బాధితుడు పాల్వంచ పట్టణం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# సిపిఐ గ్రామశాఖ నూతన కమిటీల ఏకగ్రీవం






జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ గ్రామశాఖ మహాసభ సమావేశ అనంతరం జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు. జూలూరుపాడు గ్రామశాఖ కార్యదర్శిగా అనుమల్ల అశోక్,సహాయ కార్యదర్శిగా బరగడ రమేష్ లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు.20 మంది సిపిఐ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వెంగన్నపాలెం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కిలారి ముత్యాలు, సహాయ కార్యదర్శిగా చల్లగొండ్ల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. సిపిఐ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని ఎన్నికైన సభ్యులు తెలిపారు.

## సింగరేణి స్థలంలో అక్రమ నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు

### రెండు రోజులు సమయం ఇవ్వాలని కోరిన వ్యాపారస్తులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పనులు మొదలుపెట్టే ప్రదేశంలో "ఈ స్థలము సింగరేణిది" అనే బోర్డు పెట్టడానికి ఎస్టేట్, సెక్యూరిటీ సిబ్బంధి శుక్రవారం వెళ్లారు. ఈ క్రమంలో వ్యాపారస్తులు నాయకులు నగేష్ స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడతామని, తమకు "రెండు రోజులు సమయం ఇవ్వాలని" కోరారు. రెండు రోజుల్లో సరియైన పత్రాలు చూపించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సింగరేణి సిబ్బంది వారికీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ , జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదర్స్, సిబ్బంది, ఎస్టేట్ ఆఫీసర్ ఆఫీసర్ శ్రీనివాస్ ,పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పట్ల నయీమ్‌ఖురేషి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం



కొత్తగూడెం, సూర్య(మేజర్‌న్యూస్) – అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 265 మంది మృతి చెందటం కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు దైవం ఆత్మ స్థైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు.

# వైరామండలప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించినవిద్యార్థులకు :కొండబోలు సురేష్ ప్రోత్సాహకబహుమతులు

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

వైరా మండలం నుండి ఉన్నత చదువులు చదివే బీద విద్యార్థినులకు కొండవోలు సురేష్ పెద్ద అండ,వారి చదువుల కై సురేష్ అందిస్తున్న ప్రోత్సాహం నభూతో నభవిష్యతి అలాగే వైరా మండలం లో ఉన్నత పాఠశాల విద్యార్థుల కొండబోలు సురేష్ అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని వైరా మండల వైద్యాధికారి డాక్టర్ బత్తినేని శ్రీహర్ష పేర్కొన్నారు.వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వైరా మండలం లో ఒక్కో ఉన్నత పాఠశాల నుండి పదవతరగతి లో ఫస్ట్ వచ్చిన,అలాగే సెకండ్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహకం గా కొండ బోలు సురేష్ వైరా ఉపాద్యాయులు సూర్యం ద్వారా పంపిన ప్రోత్సాహక నగదు ను అందజేసేందుకు ఏర్పాటు చేసిన విద్యా ప్రోత్సాహక సభ లో వారు మాట్లాడుతూ సురేష్ ప్రోత్సాహాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంఇఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరా మండలం లోని అన్ని ఉన్నత పాఠశాల ల నుండి ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆరు వేలు,నాలుగు వేలు చొప్పున మొత్తం 21 మందికి కొండ బోలు సురేష్ మొత్తం లక్షా ఇరవై వేలు ను విద్యార్థులకు అందజేశారు. అలాగే హరి భవ్యశ్రీ అనే బీద విద్యార్థిని ఇంజనీరింగ్ చదువుల్కి సురేష్ అక్క గారైన కొండబోయు లలిత పదివేలు అంద జేశారు అలాగే ఈ విద్యార్థినికి లలిత ప్రతి సంవత్సరం పదివేలు అంద జేస్తారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా





ఎన్నారై మాజీ బాధ్యులు,జిల్లా పి ఆర్ టి యు వైవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కొండ బోలు సురేష్ గారు వైరా మండలం లో పదవతరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేయడం అభినందనీయం అని కొనియా డారు.ఈ సమావేశం లో ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు డి మాధవరావు, డి సత్యనారాయణ,చావా శ్రీనివాసరావు,సూర్యకుమారి , ఇమ్మన్యూఏల్ లు ,ఉపాధ్యాయ సంఘా ల ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు దొడ్డావర ప్రసాద్, యుటిఎఫ్ బాధ్యులు పి ఆర్ టి యు బాధ్యులు గోవర్ధన రెడ్డి, ఎస్ టి ఎఫ్ బాధ్యులు ఉపేందర్‌బీ ఉపాద్యాయులు గంగవరపు వెంకట్రావు, నరసింహారావు,గ్రూప్ వన్ అధికారిక సెలెక్ట్ అయిన శిరీష మాట్లాడుతూ సురేష్ బీద విద్యార్థులకు ఆర్థికం గా అండగా నిలవడం గొప్ప విషయం అని కొనియాడారు.

# ఘనంగా జలగం వెంగళరావు వర్ధంతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27వ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. వీఎం బంజర్ రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జలగం అభిమానులు జలగం వెంగళరావుకి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయక ులు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆరవ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించారని కొనియాడారు. సాదరణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, మంత్రిగా రాష్ట్రానికి సేవలందించి రాజకీయ అనుభవంతో ముఖ్య మంత్రి పీఠాన్ని అధిరోహించారని, కేంద్ర పరిశ్రమల మంత్రిగా దేశానికి సేవలు అందించారని తెలిపారు. అంతటి మహోన్నత వ్యక్తి ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలానికి చెందిన వ్యక్తిగా మనందరికీ గర్వకారణమని అన్నారు. జలగం వెంగళరావు విగ్రహం వియ్యం బంజర్ సెంటర్లో ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, షేక్ కరిముల్లా, మేకతొట్టి కాంతయ్య, మాలోతు రాధాకృష్ణ, ఈడ కమలాకర్, వంగ దామోదర్, వంగ గిరిజాపతి, వేముల నరసింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యన్ఎస్ఎస్ విభాగం , సాయిస్ఫూర్తి సేవా సమితి వారి సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో 85 మంది విద్యార్థినీ,విద్యార్థుల రక్త పరీక్షలు నిర్వహించి వారి యొక్క రక్త నమూనా గుర్తించి వారి నుండి రక్తం సేకరించి భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు మరియు టెక్నీషియన్లు పర్యవేక్షణలో క్యాంపు నిర్వహించటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు అవసరమైన అన్ని గ్రూపుల నమూనా రక్తం అందుబాటులో ఉండే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశిష్ట అతిథి డాక్టర్ వి చంద్రమోహన్ ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి నుంచి లయన్ పెనుగొండ.రమేష్ అధ్యక్షులు,లయన్ దాసరి.ఉమా మహేశ్వర బాబు కార్యదర్శి, లయన్ గోగడ.రమేష్ కోశాధికారి, దారా నరసింహరావు మరియు ప్రతినిధులు బ్లడ్ బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి షేక్.యాకూబ్ మాట్లాడుతూ తమ కళాశాల యన్ఎస్ఎస్ విభాగం ,సాయిస్ఫూర్తి సేవా సమితి వారు గత 15సంవత్సరాల నుండి అంటే 2009 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలల్లో ముందుంటుందని ఆపదలో ఉన్నవారికి అన్ని గ్రూప్ లకు చెందిన రక్తం అందుబాటులో ఉండే విధంగా భద్రపరచటంతో పాటు రక్తం బాధితులకు అందేవిధంగా చూస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారు, లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ప్రతినిధులు రక్తదానం చేసిన విద్యార్థినీ,విద్యార్థులకు పండ్లు, జ్యూస్ మొదలగు వాటిని పంపిణీ చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆఫీసర్ బలుసుపాటి.సీతారాములు అసిస్టెంట్ ప్రొఫెసర్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ,సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగం విద్యార్థినీ,విద్యార్థులు సమన్వయకర్తలుగా వ్యవహరించడం జరిగింది.

# చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి

## - ఎంపీడీవో అన్నపూర్ణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



అంగన్వాడీ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. పెనుబల్లి మండల ఎంపీడీవో అన్నపూర్ణ వియ్యం బంజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శుక్రవారం అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల విషయంలో అంగన్వాడి కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లలకి అందించే పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలని ఎంపీడీవో అన్నపూర్ణ ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ప్రాణాయామంతో మెదడుకు ప్రశాంతత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




యోగ పై మాస్టర్ రామ కృష్ణ అవగాహన కల్పిం చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా 16వ రోజు పెనుబల్లి ఆయుష్ విభాగానికి యోగ ఇన్స్టక్టర్లు రామకృష్ణ, శిరీష లంకా సాగర్ లో పి హెచ్ సి సిబ్బందికి, పేషెంట్లకు, ప్రాణాయామము, యోగ నిద్ర టెక్నిక్స్ గురించి వివరించారు. యోగ మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రోజు పది నిమిషాలు ఎవరైతే ప్రాణాయమం సాధన చేస్తారో వారి మెదడుకు ఆయుష్షు పెంచుకోవచ్చని వారిలో ఉన్న వత్తిడిని జయించవచ్చునని తెలిపారు. యోగాసనాల కంటే ప్రాణాయామం ద్వారానే అధిక ఫలితాలు పొందవచ్చునని ప్రాణాయామ విశిష్టత గురించి, దాని ప్రాధాన్యత గురించి వివరించారు. ఈనెల జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి వైద్యాధికారిని, ఆసుపత్రి సిబ్బందిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి లంకా సాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కిరణ్, హాస్పిటల్ సిబ్బంది, ఆయుష్ ఫార్మసిస్ట్ అఖిల, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పుట్టినరోజున ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోగాల ఆదరణ సేవ ఫౌండేషన్ లో జతనం కనకవ్వ, కిష్టయ్య కుమార్తె జతనం అనురాధ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి జతనం అనురాధ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలానుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

## ఐ ఎన్ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన

### – ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొన్నారు





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

:శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని మారెమ్మ తల్లి దేవాలయం నందు ఐ ఎన్ టీ యు సి కమల మెడికల్ ఆటో వర్కర్స్ యూనియన్ వనభోజన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పూల బొకే మరి యు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఐ ఎన్ టీ యు సి జిల్లా అధ్యక్షులు కొత్త. సీతారాములు,కార్పొరేటర్ కమర్తపు.మురళి,ఆటో వర్కర్స్ యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ.కృష్ణ పాల్గొని డ్రైవర్లకు పలు సూచనలు మరియు సలహాలు పాటించాలని అలాగే ఆటో యూనియన్ వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలు అండగా ఉంటామని వారిని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమానికి వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరి,ఆటో యూనియన్ నాయకులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే చొరవతో బోరు ఏర్పాటు..

### – నిర్మాణానికి సహకరించిన రాందాస్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్13)మండల పరిధిలోని మాణిక్యారం గ్రామపంచాయతీ రూప్లా తండా(భజ్జ తండా)గ్రామంలో ఇటీవల గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు.అయితే దేవాలయం వద్ద చేతిపంపు (బోర్) లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడతారని గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు.దాంతో ఎమ్మెల్యే వెంటనే మండల అధికారులకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియపరచి, అక్కడ బోర్ వేయించాలని ఆదేశించారు.కాగా అదే గ్రామానికి చెందిన భూక్యా రాందాస్ అనే రైతు వారి తండ్రి భూక్యా చంద్యా జ్ఞాపకార్థం బోరు నిర్మాణంలో కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోరుకు సంబంధించిన మెటీరియల్ అంతా మండల అధికారులు మంజూరు చేయడంతో,శుక్రవారం బోరును ఏర్పాటు చేశారు.బోరు నిర్మాణంలో సహకరించిన భూక్యా రాందాస్ కు,బోరు నిర్మాణానికి కారణమైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోరింగ్ నిర్మాణదాత భూక్యా రాందాస్, భూక్యా రాంబాబు,నూనావత్ వసరాం,భూక్యా బాలు,కుణుసోత్ సక్రు,నూనావత్ చంద్రు,భూక్యా లక్ష్మణ్,గుగులోత్ వీరన్న, భూక్యా వాల్యా,నూనావత్ సంతు, భూక్యా మోహన్,నునావత్ గన్యా, తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### -వందరోజుల ప్రణాళిక, -పిన్స్టార్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో

### -ఏదోలాపురం మున్సిపాలిటీ సిబ్బందికి.

### -అభివృద్ధి పనుల్లో ఏదులపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దుతా- ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి









**ఖమ్మం రూరల్ సూర్య మేజన్ న్యూస్:**

శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పెద్దతండా ఆఫీస్ నందు వందరోజుల ప్రణాళిక లో భాగంగా . పి ఎస్ ఆర్ . చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఎదులాపురం మున్సి పాలిటీ ఆఫీస్ ,నందు ఉచిత వైద్య శిబిరం మున్సిపాలిటీ సిబ్బందికి నిర్వహి ంచడం జరిగింది.. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 215 మంది పాల్గొని వారికి బీపీ,. షుగర్ , ఈసీజీ 2డి ఎకో ,లిపిడ్ ప్రొఫైల్,. క్రియా టిన్, సిబిపి .. ఉచితంగా పరీక్షలు చేసి ఉచిత మందు లు . పంపిణీ చే యడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో న్యూరాలజీ, కార్డియాలజీ,. జనరల్ మెడిసిన్, యూరాలజీ , ఆర్థోపెడిక్,గ్యాస్ట్రోఎంటరాలజీ, పాల్గొని, పేషెంట్స్ నీ చూడడం జరిగింది.

మున్సిపాలిటీ సిబ్బందికి వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల, తీసుకోవలసిన తగు జాగ్రత్తలు సూచనలు ,సలహాలు ,సిబ్బందికి ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ ఇన్చార్జి దయాకర్ రెడ్డి,హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమిరెడ్డి బాబు రెడ్డి ,ఏదులపురం కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ ఎన్. మనీ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సానేటర్ కిరణ్, శ్రీనివాస్ ,జవాన్ హసన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామ్య తండాలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

### -ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాతలకు ఘన సన్మానం....

### -పోతురాజు విగ్రహ దాతగా కళ్యాణ్ నాయక్....





**సింగరేణి(కారేపల్లి జూన్ 13)**

మండలంలోని సామ్య తండా గ్రామం లో శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా ఆలయ చైర్మన్ ధారావత్ కళ్యాణ్, కమిటీ సభ్యులు,గ్రామస్తుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు.వార్షికోత్సవ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి,బొడ్రాయి అమ్మవార్లకు డప్పు వాయిద్యాలు డీజె లతో నృత్యాలు చేసి మహిళలు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి పోతురాజులకు బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు.

**ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణదాతకు ఘన సన్మానం...**

ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు సామ్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ వెంకట్రాం..అరుణ దంపతుల కుమారుడు గుగులోత్ అనిల్ దంపతులు ఆలయ నిర్మాణం కొరకు లక్ష 16 రూపాయలను దాతగా ప్రకటించగ వారి కుటుంబ సభ్యులను శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణమునందు గ్రామస్తుల సమక్షంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు కోశాధికారి రాంబాబు,వైస్ చైర్మన్ లావుడియా నాగేష్,గుగులోత్ రాజేష్,వాంకుడోత్ మహేష్ ,లకావత్ బస్సీలాల్, గుగులోత్ కిరణ్ కుమార్,గుగులోత్ సంతోష్ గ్రామ పెద్దలు బానోతు రాందాస్ ,గుగులోతు బిక్కులాల్ ,వాంకుడోత్ బాబా ,పీకల , భూక్య లాలూ, వినోద్ కుమార్ పాల్గొన్నారు

## సోమవరం లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన

### -పాల్గొన్న జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్



**వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 13**

టీబి ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సోమవరం గ్రామం నందు క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బాధితుల్లో ఎక్కువగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు,పొగ తాగే వారు, ఆల్కహాల్ సేవించేవారు,పొగాకు తినే వారిలో ఎక్కువగా ఉన్నారన్నారు.పూర్వం టీబి మందులు వాడిన వారికి,వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.వ్యాధి నిర్ధారణ అయితే వారికి ఉచితం మందులు ఇస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమ లో డాక్టర్శ్రీహర్ష,ఎంఎల్ హెచ్పి డాక్టర్ మారె బాబు,ఆయా సబ్ సెంటర్ ఎంఎల్ హెచ్పిఎస్ లు,హెచ్ఈ ఓ,టీబిసూపర్ వైజర్ ఇమామ్,ఎస్టిఎల్ఎస్ శివ,టిబి నోడల్ పర్సన్ తార,హెల్త్ అసిస్టెంట్ శ్రీను,రవిఏఎన్ఎంశ్రీలత,సిస్టర్లు,ఐసిటిఎస్ సిబ్బంది,ఆశాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# “సూర్య” కథనానికి రెవెన్యూశాఖ స్పందన

## -సర్వే నంబర్ 143 లో సర్వే మ్యాప్ తయారీకి సిద్ధం
## -త్వరలో నివేదిక పంపిస్తాం:-అధికారులు


కోట్లు విలువచేసే
ప్రభుత్వ భూమి కబ్జా

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** “కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా”అనే శీర్షికతో “నేటి దినపత్రిక సూర్య”లో శక్రవారం ప్రచురితమైన కథనాని కి రెవెన్యూ అధికారులు స్పందించారు. తల్లాడ మండల పరిధిలోని రేజర్ల రెవిన్యూ లో జాతీయ రహదారి ప్రక్కన వెంకటగిరి అడ్డరోడ్డు లో సర్వే నెంబర్ 143లో ప్రభుత్వానికి చెందిన అసైన్మెంట్ భూమి 86.180 ఎకరాలు ఉండగా అందులో 61.27 ఎకరాలకు ప్రభుత్వం సాగుకు డి పట్టాలను మంజూరు చేయగా మిగిలిన 24. 31 ఎకరాలకు ఏటువంటి హక్కు పత్రాలు లేవు.ఈ భూములు జాతీయ రహదారి పక్కనే ఉండటంతో కన్నేసిన అక్రమార్కులు ఆ భూములను కబ్జా చేయడానికి కోటి విద్యలను ప్రదర్శిస్తూ ఉండటంతో ఈ భూములకు సంబంధించి పూర్తి వివరాలను



క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో తల్లాడ మండల తహసిల్దార్, గిర్దావర్తో కలిసి శుక్రవారం భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు ప్రత్యేకంగా మ్యాప్ తయారు చేస్తామని,త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తహసీల్దార్ వి.సురేష్ కుమార్ తెలిపారు.

# నేడు కారేపల్లికి విద్యుత్ సరఫరా నిలివేత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్13) మండలంలోని కారేపల్లి క్రాస్ రోడ్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కారేపల్లి టౌన్ ఫీడర్ ల్కైన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం కారేపల్లి, రామలింగాలపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వెంట్ చెట్టు కొమ్మలు నరకటం, ల్కైన్ రిపేరు పనులను చేయటం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 తర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్ధించటం జరుగుతందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

# అడవిల మారిన పల్లె ప్రకృతి వనాలు




**వేంసూర్ సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలో గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ కరువై చెట్లు ఏపుగా పెరిగి అడవులను తలపిస్తున్నాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు తెలంగాణను హరిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంతో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఓ పల్లె పకృతి వనాన్ని ఏర్పాటు చేసి విరివిగా మొక్కలు నాటి వాటి నిర్వహణను గ్రామపంచాయతీలకు అప్పచెప్పింది పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో టిఆర్ఎస్ ప్రభుత్వం 2021 లో ప్రతి గ్రామపంచాయతీ కి పల్లె పకృతి వనం ఏర్పాటు చేసింది ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు ప్రకృతి అందాలని ఇచ్చే మొక్కలను తెచ్చి నాటారు ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దాన్ని ఆచరణలో అధికారులు చిత్తశుద్ధి లోపించడంతో అనుకున్న లక్ష్యం నెరవేరనట్లు కనిపిస్తుంది ప్రభుత్వం మారటమొ అధికారుల నిర్లక్ష్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం తెలియదు కానీ మండలంలోని అన్ని పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాధారణకు గురై అడవుల మారాయి.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల
## -నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
## -గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు
## -రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -13:** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి





కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు అండ సిపిఐ ఎర్ర జెండా

## -ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానే:, -చంద్ర నరేందర్ కుమార్

## -జూలూరుపాడు,వెంగన్నపాలెం సంయుక్త గ్రామ శాఖ మహాసభ





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

జూలూరుపాడు,వెంగన్నపాలెం సంయుక్త గ్రామ శాఖ మహాసభ లు స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించారు.మహాసభ లను సిపిఐ నాయకులు కొండ వీరయ్య,కిలారు ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కార్మిక,కర్షక వర్గాల ప్రజల పక్షాన నిరంతరం సిపిఐ ఎర్రజెండా పోరాడుతుందని పేర్కొన్నారు.బలహీన వర్గాల ప్రజలకు ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు.బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు సిపిఐ ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు. వందేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ గొప్పస్తానం సంపాదించుకుందన్నారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐ ని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నారని, ప్రజాబలంతో కుట్రలను ఎదురించి అజేయంగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, కూడు,నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం,ప్రజాస్వామ్య రక్షణకోసం, బలహీన వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ సాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణం కొరకు సిపిఐ నిరంతరం పోరాటం సాగిస్తుందని చంద్ర నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎర్రజెండా పోరాడుతుందని,పేద ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేసారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బలమైన స్థానాల్లో గెలుపు పొందుతుందని పేర్కొన్నారు. మహాసభల అనంతరం సిరపరపు వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా,సీపీఐ నాయకులు ఎల్లంకి మధు,ఎస్కె చాంద్ పాషా, గుండెపిన్ని మధుసూదన్ రావు,చెరుకుమల రాజేశ్వరరావు, కంచర్ల రాఘవేంద్రరావు, అనుమల అశోక్, తాత నరసింహారావు, ఎల్లంకి శ్రీను, తాళ్లూరి లక్ష్మయ్య, ఎలబాక రాంబాబు, కత్తి గోపి, బడుగు వీరస్వామి, బరగడ రమేష్, ఎస్కె బోలె మియా, దేవినేని రాము, పత్తిపాటి మహేష్, పసుపులేటి పవన్, ఇంజం శ్రీను,ఎస్కె మీరావలీ, కొండా హనుమంతరావు, బర్ల ప్రేమమ్మ, సిలం సావిత్రి, కల్లోజి రజిని, చల్లగుండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర కార్యదర్శిగా కాశీహుస్సేన్ ఎన్నిక



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ తెలంగాణ (కరాటే" కుంగ్-ఫు" టైక్వాండో" సిలంబం") కు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగూడెంకు చెందిన ప్రముఖ కుంగ్-ఫు కరాటే మాస్టర్ మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పి.కాశీ హుస్సేన్ ఎన్నికయ్యారు.ఈనెల 10వ తేదీన సినీ హీరో ప్రముఖ కరాటే మాస్టర్ డా" సుమన్ అధ్యక్షతన హైదరాబాదులో జరిగిన ఆల్ స్టైల్ మార్షల్స్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ తెలంగాణ (కరాటే, కుంగ్-ఫు, టైక్వాండో సిలంబం,) సమావేశంలో కమిటీ సభ్యులు కాశీ హుస్సేన్ గత 35 సంవత్సరముల నుండి కుంగ్-ఫు,కరాటే, కిక్ బాక్సింగ్, రెజ్లింగ్ పలు మార్షల్ ఆర్ట్స్ లలో వేలాది మందికి శిక్షణ ఇస్తూ వివిధ క్రీడ అసోసియేషన్లకు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక పదవులను నిర్వహించిన అనుభవం ఉండడంతో ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కాశీ హుస్సేన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కాశీ హుస్సేన్ ను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు యస్.కె షా బీర్ పాషా, ప్రధాన కార్యదర్శి పి.నిహారిక, జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా కుంగ్ ఫు మాస్టర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఉపాధ్యక్షులు వై. సుబ్రహ్మణ్యం, రాజా, కోశాధికారి జి.సాగర్ పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# గ్రామ సమాఖ్య నూతన పదాధికారులకు శిక్షణ





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలోని ఉషోదయ కార్యాలయంలో శుక్రవారం నూ తనంగా ఎన్నికైన గ్రామ సమాఖ్య పదాధికారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ కార్యక్రమానికి సెర్ప్ స్టేట్ ప్రాజెక్టు సిఆర్పిలు దయవతి, రజిత హాజరైయ్యారు.వారి ఆధ్వర్యంలో శిక్షణకు హాజరైన వారికి నాయకత్వ మార్పిడిలో భాగంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష,కోశాధికారి,కార్యదర్శులకు వారి విధులు,బాధ్యతలు, గ్రామ సంఘం నిర్వహణ పలు విషయాలపై సుదీర్ఘంగా శిక్షణనిచ్చారు .ఈ కార్యక్రమానికి ఏపీఎం ఐబీ సుభాష్ చంద్రబోస్,జూలూరుపాడు ఏపిఎం సత్యనారాయణ రాజు, సీసీలు బండ్ల మధుసూదన్ రావు, రామారావు, నాగేశ్వరరావు, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

## -ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2276 మొబైల్ ఫోన్లను రికవరీ







**ఖమ్మం ,సూర్య బ్యూరో:**

పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవా లన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారప డేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మేరుగైన సౌకర్యాలు

## - మోగిన బడి గంట

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పండగ వాతావరణం లో ప్రారంభమయ్యాయి. పాఠశాలలో మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకున్నారు. ఉపాధ్యాయులు వారి పాఠశాల పరిధిలోనే విధులలో బ్యానర్లు లతో తిరుగుతూ తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను అభ్యర్థించారు సిబ్బంది టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇస్తున్న సౌకర్యాలు వివరించారు. అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు.ప్రభుత్వం పూర్తి ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులు అభ్యర్థించారు.



సూర్య
www.suryaa.com
శనివారం14 జూన్ 2025

# ఆశా కార్యకర్తలు అంటే అందరికి చులకనేనా... ?

## -ఆశాలతో కూలీల్లా పనిచేపించిన ఏ.ఎన్.ఎంలు

**వైరా టౌన్(సూర్య న్యూస్)జూన్ 13**



అరకొర వేతనాలతో పనిచేస్తు, ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాల్లో అందరి కన్న ముందుండి, అన్నింటా తప్పక వెట్టి చాకిరి చేస్తున్న ఆశా కార్యకర్తలు అంటే అందరికి చులకనేనా... ? అనే అభిప్రాయం కొన్ని కొన్ని సంఘటనలను పరిశీలిస్తే,ఇట్టే అనుమానం వ్యక్తమవుతుంది.శుక్రవారం మండల పరిధిలోని తాటిపూడి సబ్ సెంటర్ పరిసరాలను అక్కడి ఎ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలతో కూలీల మాదిరిగా చెత్తా,చెదారం తీపించి శుభ్రం చేపించారు.ఈ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆశా కార్యకర్తలతో ఎ.ఎన్.ఎం లు వెట్టి చాకిరి చేయించటం ఏమిటని చెప్పుకున్నారు. సరిగ్గా అదే సమయానికి అటువైపుగా వెళ్ళిన సూర్య ప్రతినిధి కంట ఆశాలు కలుపు తీస్తున్న దృశ్యం కంటపడింది. ఇదేమిటని ఆ చుట్టు ప్రక్కలవారిని అడగ్గా,ఇది ఇక్కడ నిత్యం జరుగుతున్న తంతేనని చెప్పుకొచ్చారు. తాడిపూడి సబ్



సెంటర్ పరిధిలోని రెబ్బవరం, తాటిపూడి పంచాయతీల పరిధిలోగల ఆశా కార్యకర్తలు ఆరోగ్య పరీక్షల కొరకు రోగులు,బాలింతలు,గర్భిణీలను శుక్రవారం సబ్ సెంటర్లకు తీసుకొచ్చారు.ఇదే అదునుగా భావించిన ఆరోగ్య పర్యవేక్షకులు,ఎ.ఎన్.ఎం లు తాటిపూడి సబ్ సెంటర్ పరిసరాల్లోని ఇటీవల కురిసిన వర్షాలకు దట్టంగా మొలచిన గడ్డిని,పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని వారి చేత శుభ్రం చేయించారు. దినసరి కూలీల చేత చేపించుకోవాల్సిన పనులను,ఆశా కార్యకర్తలచేత చేపించిన తీరును ప్రజా సంఘాల వారు తీవ్రంగా ఖండించారు .ఆశాలతో వెట్టి చాకిరి చేపించిన వారిపై సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...

## - హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు - తడికమళ్ళ యోబు...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న వాచ్మెన్ ,పేషంట్ కేర్ , పారిశుద్ధ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందించట్లేదని వారి సమస్యలని పరిష్కరించాలని హాస్పటల్ సూపర్నెంట్ అయిన డాక్టర్ వెంకటేశ్వరరావు కి వినతి పత్రాన్ని అందజేసినారు . ఈ కార్యక్రమంలో హాస్పటల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు తడికమల్ల యోబు మాట్లాడుతూ సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల నుంచి వేతనం ఇవ్వకపోతే వారు వారి కుటుంబలు ఏం తిని బతకాలి అని ప్రభుత్వాన్ని నిలదీశారు , తక్షణమే ప్రభుత్వం ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా యోబు ప్రభుత్వానికి విన్నవించారు . ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు . యశోద. రమణ. లక్ష్మి. రమ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

**వైరాసూర్యామేజర్ న్యూస్::**

స్థానిక సాయిబాబా ఆలయం మండపంలోని వైరా పట్టణ మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాయిని బ్రాహ్మణ సమైక్య సంఘం సేవ సంఘం కాంగ్రెస్ అనుబంద సంఘం ఆధ్వర్యంలో నూతనంగా వైరా పట్టణ కమిటీ మరియు వైరా మండల కమిటీ పాటు మహిళా పట్టణ మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్ర న్యాయని బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘ కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు గజ్జల వెంకన్న వీటితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ రావు రాష్ట్ర గౌరవ సలహాదారులు కుదురుపాక శ్రీహరి జిల్లా అధ్యక్షులు మాధవరావు హరినాథ్ జిల్లా సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు తుమ్మల నాగభూషణం వారితోపాటు మైధిర మండల అధ్యక్షులు సత్యనారాయణ వారితో లింగంపల్లి అప్పారావు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శీలం వెంకట నర్సిరెడ్డి దారుణ రాజశేఖర్ కు కట్ల నాగరాజు బొగ్గుల శ్రీనివాసరావు రచ్చబట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

**వైరా పట్టణ కమిటీ అధ్యక్షులు** -కేతవరపు నారాయణరావు, కార్యదర్శి. మంచి కంటి అప్పారావు ,ఉపాధ్యక్షులు. మురళి కోశాధికారి. సతీష్



గౌరవ సలహాదారులు కుదురుపాక సుధాకర్ , మండల కమిటీ ,మండల అధ్యక్షులు ఉప్పే వెంకటేశ్వర్లు ,కార్యదర్శి. కుదురుపాక భాస్కర్ ,ఉపాధ్యక్షులు. ఉదయ్ కుమార్ సాయక కార్యదర్శి. గజ్జల పెద్ద వెంకట్ ,గౌరవ సలహాదారులు. సీతారాములు ,కార్యవర్గ సభ్యులు గజ్జల చిన్న వెంకట .

**వైరా మండలం మహిళా సంఘం** -శ్రీకాకుళం సుజాత. అధ్యక్షురాలు ,కేశపల్లి సావిత్రి. ఉపాధ్యక్షురాలు ,నాగమ్మ. కార్యదర్శి ,శ్రీకాకుళం విజయలక్ష్మి. కోశాధికారి నాగమణి. కార్యవర్గ సభ్యులు , పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ జూన్ 13 :**



మండల పరిధి పెద్దకొరుకొండి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల చిన్న కోరుకొండి పోచారం తాళ్లూరు వెంకటాపురం తెలగవరం మర్లపాడు ద్వారకా బంజర గ్రామాల్లో విద్యుత్తు మరమ్మతులు కారణంగా ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు టీ.వెంకటాపురం ఫీడర్ లో మరమ్మత్తులు కారణంగా ఇటు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరు ఓ ప్రకటన తెలిపారు ఇందుకుగాను ఇట్టి గ్రామాల రైతన్నలు విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన వారిని కోరారు.

# కోడి కత్తితో యువకుని మెడ పై దాడి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 13 :**

మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లో ఇద్దరు వ్యక్తులు మధ్య శుక్రవారం జరిగింది మరో వ్యక్తి కోడి కత్తితో మెడ పై దాడి చేశారు గాయపడిన వ్యక్తికి తీవ్ర రక్తస్రావం కాగా వేణు వెంటనే అక్కడ ఉన్న స్థానికులు అతనికి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించారు పరిస్థితి విషమంగా ఉండటంతో అతనిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది కనుక ఎన్ఎస్పి రింగు సెంటర్లో తరచు వివాదాలు అవుతుండటంపై అక్కడ ఉన్న స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# అంగన్వాడీల్లో కిచెన్ గార్డెన్లు అభివృద్ధి చేయాలి:-ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి

**వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 13**



అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు అభివృద్ధి చేయాలని, చిన్న చిన్న మొక్కలు కూరగాయలు పెంచితే అవి చిన్నారులకు ఎంతో ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ శ్రీ లక్ష్మీ అన్నారు. ఈ నెల 11 నుంచి 17 వరకు అంగన్వాడీల్లో నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని జింకలగూడెం, తాటిపూడి 3 సెంటర్లను ఆమె పరిశీలించారు.హాట్ కుక్కుడు మీల్స్ ద్వారా పిల్లలకు పోషకాహారం అందించే విషయాన్ని చిన్నారుల తల్లిదండ్రులకు,గ్రామస్తులకు స్పష్టంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రంగా ఉంచాలని, మూడు సంవత్సరాలు వయసు కలిగిన చిన్నారులను గుర్తించాలని,ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పాపగంటి అరుణ,ఆయా అమీనాబి, గర్భిణీలు బాలింతలు చిన్నారుల తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో లెక్చరర్ల సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు ..

-జూనియర్ కళాశాలలో సెల్‌ఫోన్లు నిషేధం..
-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి





సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 13)తెలంగాణ రాష్ట్రం లోప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమిష్టి కృషితో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందని ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన విలేకరులసమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతా ధికారుల మన్నలను పొందామన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు నూతనంగా 123 ప్రవేశాలతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. 200 ప్రవేశాల లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కళాశాలలో సెల్ ఫోన్ నిషేధం, సమయాపాలన, డ్రస్ కోడ్, క్రమశిక్షణతో విద్యా బోధన చేస్తున్నామన్నారు. కశాశాలలో విద్యార్థులకు సివిల్, గ్రూప్స్ వంటి కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటం, మెటీరియ్ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి యాజమాన్యం కళాశాల అభివ అద్ధి రూ.30 లక్షల మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ నిధులతో తరగతి గదుల మరామ్మతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కళాశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, అనిత,సురేష్, సుధమ్మ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) స్థానంలో పత్తి కొనుగోలు

### - పీడీపీ ఎస్ విధానం అమలు చర్యలు విరమించుకోవాలి,-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరాసూర్యమేజర్ న్యూస్ః-

రాష్ట్రం లో పత్తిని మద్దతు ధర కు కొనుగోలు చేస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని ఆ బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధర కు పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) ను రాష్ట్రం లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది అని తెలంగాణ రాష్ట్రం లో అత్యధికంగా పత్తి పండించే ఆదిలాబాద్ జిల్లాలో ఈ వ్యవసాయ సీజన్ లో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది అని పత్తి రైతులకు తీవ్రంగా నష్టం వాటిలే అవకాశం ఉందని రాంబాబు అన్నారు.ఎంఎస్ పి విధానం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి పంటలు కొనుగోలు చేస్తుంది, పీడీపీఎస్ విధానం వల్ల రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత మార్కెట్ ధర కన్నా ఎం.ఎస్.పి ఎంత తక్కువ ఉంటే ఆ మొత్తాన్ని నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సుర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారు అంటే ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనదు కానీ మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేస్తుందని నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు గత వానాకాలం సీజన్లో 44 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది పైగా రైతులు పత్తి పంట సాగు చశారు ఇంత మంది రైతులకు బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత వ్యత్యాసం ధర నగదు బదిలీ చేయడం సాధ్యం కాదు, మధ్యప్రదేశ్ లో 2016-17 లోనే 8 ప్రధాన పంటలకు పీడీపీ ఎస్ విధానాన్ని అమలు చేసి రైతులకు వ్యత్యాసాలు నిర్ధారించడంలో లోపాలు వ్యత్యాసపు ధర చెల్లింపులు ఆలస్యం మార్కెట్ ధరలు తేడాలు నిజమైన రైతులకు కాకుండా దళారులకు చెల్లిం పులు వంటివి చోటు చేసుకోవటం తో మరుసటి సంవత్సరమై ఆ పథకాన్ని నిలిపివేశారని ఇప్పుడు తెలంగాణలో పీడీపీఎస్ ప్రయోగించడం పత్తి రైతులను నాశనం చేస్తుందని వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు

## మా నాయకుడు పేరెత్తే అర్హత కేటీఆర్‌కి లేదు

### :- టిడిపి నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతిరావు

వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 13



మా నాయకుడు పేరెత్తే అర్హత కేటీఆర్ కి లేదని,మీ కుటుంబం మొత్తం అవినీతిలో మునిగిపోయిందని,చౌకబార్ ఎత్తుగడల వల్ల ప్రయోజనాలు లేదని,ఇప్పటికే ప్రజలు ఒసారి కర్రు కాల్చి వాతపెట్టిన సంగతి మర్చిపోవద్దని తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ బాధ్యులు చెరుకూరు చలపతిరావు హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై వేసిన కమిషన్ ముందు హాజరైన కేసీఆర్ దానికి ముందుగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి లాంటి చిల్లర గాళ్ళని సంబోధిస్తూ నీ గురువు నే ప్రారదోలిన చరిత్ర కేసీఆర్ దని నువ్వు ఎంత నువ్వేమీ పీకలేవని మాట్లాడిన బజారు భాష ను వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సామూహికంగా ఖండించారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడిన బజారు భాష మాటలపై స్పందిస్తూ దశాబ్ద కాలం క్రితం ఉమ్మడి రాష్ట్రం రెండుగా చేసి ఎవరి పని వారు చేసుకుంటున్నారని మీకు అధికారం అప్పచెబితే పరిపాలన చేతగాక ప్రాజెక్టులు కూలిపోయే పరిస్థితులు తీసుకొచ్చారని ఇది చూసిన ప్రజలు మిమ్మల్ని తిరస్కరించడం సందర్భం పై మీరు చేసిన అవినీతి పై ప్రభుత్వం నియమించిన కమిషన్ హాజరై వారికి సమాధానం చెప్పలేక ప్రభుత్వం మీద నాయకుల మీద మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీరు చేసిన తప్పులు ఒప్పులు కావని అదేవిధంగా ప్రక్క రాష్ట్రం నాయకులు మీద మీరు ఏం మాట్లాడినా కూడా మీరు చేసిన అవినీతి అక్రమాలు రద్దుకావని ఇప్పటికైనా మీరు చేసిన తప్పులన్నీ ఒప్పుకొని ప్రజల తరపున పోరాటం చేసి ప్రజల మనల్ని పొందుకోవాలని కేటీఆర్ కు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కిలారి సురేందర్, పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు, సీనియర్ నాయకులు మందడపు మధుసూదన్ రావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, మద్దినేని రమణ, చింతల శ్రీనివాసరావు,రాచబంటి కృష్ణయ్య, కట్ట నరసింహారావు, పాసంగులపాటి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో సామూహిక అక్షరాభ్యాసం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాటలో భాగంగా మండలంలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ చింతగూడెం , మర్లకుంట, కందిమళ్ళవారి బంజర, గణేషునిపాడు పాఠశాలల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్, ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుచే బోధన అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. మోహనరావు, ప్రధానో పాధ్యాయులు నాగేంద్రరావు, ఆంథోనీ, వెంకటలక్ష్మీ, బి.కుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ వర్కర్స్, సిఆర్పి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ భవనము కొరకు మంత్రి తుమ్మలకు వినతి



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 13 :

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ నిర్మాణం కొరకు ప్రభుత్వ పరంగా 2000 గజాల స్థలం కేటాయిం చవలసిందిగా ఖమ్మం శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి శుక్రవారం మెమోరాండం ఇవ్వటం జరిగింది. దానికి మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందిం చారని పసుమర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు,వనమా విశ్వేశ్వరరావు, నూకల శ్రీనివాస రావు, కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, పాల్వాయి సీతయ్య, కొప్పరపు బలరాం, పసుమర్తి లక్ష్మణరావు, పసుమర్తి రాంబాబు, చలవాది నగేష్, దోసపాటి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, తల్లాడ రమేష్, కల్వకుంట్ల గోపాల్ రావు, రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం, వీరవెల్లి రాజేష్, మృత్యుం జయరావు, బూర్లె పుల్లారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి శ్రావణ్ కుమార్, వెంపటి జగదీష్, మాడిశెట్టి మదన్మోహన్, బూర్లె లక్ష్మీనారాయణ తేలుకుంట ఓంకార్, మల్లాల యుగేందర్ కందిబండ వేణుగోపాల్ కైలాసపు వేణుగోపాల్ పసుమర్తి శ్రీనివాస్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసిన

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పూల మొక్కతో జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో టి.జీ. ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సూరంపల్లి రాంబాబు డాక్టర్ శ్రీనివాస్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. ఎన్సీడీ మందులు స్టాక్ వివరాలను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. వేముల స్రవంతిని అడిగి తెలుసుకున్నారు. ముష్టికుంట్ల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శించారు. పిడిఎంఓ ఆరోగ్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. క్యాన్సర్ బాధితురాలతో సంభాషించి తగు సూచనలు చేశారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, డయాబెటిస్, సాధారణ క్యాన్సర్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి అవసరమైన ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. వేముల స్రవంతి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పిడిఎంఓ డా.సాయి ప్రియాంక, నర్సింగ్ ఆఫీసర్లు ఉదయశ్రీ, అనూష, ఫార్మసీ ఆఫీసర్ రాధాలత, ఏఎన్ఎం శివరాణి, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పై ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల తీవ్ర దిగ్భ్రాంతి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 13 :**



గుజరాత్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న విమానం జనావాసాల పై కుప్పకూలిన ఘటన వారి హృదయాన్నికలిచివేసిందన్నారు విమాన ప్రమాదంలో ప్రయాణికులు స్థానికులు మెడికోలు మరణించడం అత్యంత దురదృష్టకర మని అన్నారు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఈ విషాదాన్ని భరించే శక్తి బాధిత కుటుంబాలకు లభించాలని ప్రార్థించారు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చాకలి కులస్తులను ఎస్ సి జాబితాలో చేర్చాలి.....

### -ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి....శ్రీ లక్ష్మీ.

**చింతకానిసూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని బొప్పారం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు గృహం లో జరిగిన వేడుకకు హాజరైన చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షు రావు శ్రీ లక్ష్మీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు వారు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్ అంశం చేర్చాలని, వాషర్ మెన్ ఫెడరేషన్ పునరుద్ధరించి పాలకవర్గాన్ని నియమించాలని, దళిత బంధువులాగా చాకలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని హైదరాబాదులో 5 ఎకరాలు స్థలము, చాకలి ఐలమ్మ భవనం ,విద్యార్థిని విద్యార్థులకు వేరువేరు హాస్టల్ భవనాలు 10 కోట్లతో నిర్మాణం చేపట్టాలని ఆమే ప్రభుత్వాన్ని కోరారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకుబండు మీద నిర్మించాలని ఆమె పేరును జనగాం జిల్లాకు నామకరణం చేయాలని ఆమె అన్నారు. చాకలి విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి జిల్లాలో హాస్టల్స్ నిర్మించాలని, చాకలి వృత్తిదారుల ను అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చాకలి వృత్తిదారులు బట్టలు ఉతుకుతూ చెరువులు ఇతర నీటి వనరుల్లో ప్రమాదవశాత్తు పడి చనిపోయిన వారికి కార్మిక చట్టం వర్తింపజేసి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని ,చాకలి యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. చేపల చెరువులపై మా హక్కు మాకే కేటాయించి 343 జీవో కొనసాగించాలని,



తెలంగాణ వ్యాప్తంగా మా చెరువులు మాకే ఇవ్వాలని ఆమె అన్నారు. జీవో నెంబర్ 17 ప్రకారం మా చాకలి ఇనాం భూములు మాకు దక్కాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు విధానం రద్దుచేసి ప్రభుత్వ సంస్థల్లో హాస్టల్స్లో హాస్పిటల్స్ లో బట్టలు ఉతికే మిషన్స్ చాకలి కులస్తులకు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మన భారతదేశంలో 18 రాష్ట్రాల్లో చాకలి కులస్తులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే బి సి ఏ లో ఉన్నారని మమ్మల్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు, చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి గండారపు రామారావు,సట్టు బజారు, రాములు , ముదిగొండ వెంకటప్పయ్య, రామలింగయ్య, మాధవరావు, పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పథకాలు వర్తింపజేయాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పోడు భూముల హక్కు పత్రం పొందిన భూమిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుబల్లి మండలం బ్రహ్మలకుంట గ్రామంలో పోడు సాగుదారుల రైతుల సమావేశం రాజినేని మంగమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగులో ఉన్న పోడు భూముల రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. పోడు రైతుల మీద ఉద్యమకారుల మీద ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు. గిరిజనులు, ఇతర పేదలు భూమిపై పొజిషన్లో ఉన్న రైతుల జోలికి పోవడానికి వీలులేదని ప్రభుత్వం అటవీ శాఖకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ ప్రభుత్వ భూములు పంచాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనాలను పెంచాలని గ్రామీణ ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలని ఆహార భద్రత చట్టం అమలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర సెక్టోరల్ ఫెడరేషన్ల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో 2025 జులై 9న జరిగే గ్రామీణ హర్తాల్లో పాల్గొని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు తమ గొంతు వినిపించాలని వ్యవసాయ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజునేని మంగమ్మ, బేతి రామకృష్ణ, బోడ రామ్లీ, నల్ల బోతుల కృష్ణ, కోట సీత, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## పోటుసత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాల వేసిపార్టీ జెండా కప్పినివాళులు అర్పించిన

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు

### –శీలంవెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు

**వైరాసూర్యామేజర్ న్యూస్::**



వైరా మున్సిపాలిటీ నాలుగో వార్డ్ నందు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు సత్యనారాయణ గుండెపోటుతో అకాల మరణం చెందినారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి భౌతిక కాయాన్ని సందర్శించి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్, పెద్దప్రోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, రేచర్ల నాగేశ్వరరావు కట్ల నాగరాజు రేచర్ల రాముడు దుర్గ ప్రసాద్ రేచర్ల ప్రభాకర్ బండ్ల కృష్ణ పోటు మధు, తదితరులు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని బనిగండ్లపాడు బిసి కాలనీలోని ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం బడిబాటలో కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఒకట వ తరగతిలో చేరిన 12 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతనంగా 20 మంది విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, ఐ కేర్ హాస్పిటల్ ఎండి. జంగా. ప్రవీణ్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాధమ్మ, ఉపాధ్యాయులు చిన్నప్ప, సాంబయ్య, అంగన్వాడి టీచర్లు మేరీ.కాంతం, మహాలక్ష్మి,మేరీ జ్యోతి, ఉమామహేశ్వరి, గ్రామ దీపిక వరలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే సిపిఎం లక్ష్యం

### – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపు

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు వైరా డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది, శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వ్యవహరించారు శిక్షణ తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజాక్షేత్రంలో ఉంటూ పని చేయాలని పార్టీని పెంచేదానికి కృషి చేయాలని ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ సమీకరించి పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను చీలుస్తూ రాజ్యాంగాన్ని కాల రాస్తుందని విమర్శించారు రాష్ట్ర సీనియర్ నాయకులు సిపిఎం రాష్ట్ర కమిటీ సీనియర్ నాయకులు పి సోమయ్య పార్టీ కార్యక్రమం సిపిఎం విశిష్టత అనే అంశాన్ని బోధించు వర్గ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో



ముందుగా సిపిఎం శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం పార్టీ ప్రతాకాన్ని ఆవిష్కరించారు అమరవీరుల చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, తాళ్ల పల్లి కృష్ణ, సుంకర సుధాకర్ కొండబోయిన నాగేశ్వరావు, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి కే నరేంద్ర, దొంతబోయిన నాగేశ్వరావు, చింత నిప్పు చలపతిరావు మచ్చా మణి, చెరుకుమలి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు బాధవత్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

### –సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.., –ఇంటర్ విద్యాశాఖ అధికారులు

### –టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు





శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు. తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్క్యులర్ కాపీలను పంపించారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్క్యులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

# నూతన వధూవరులు మధు - మధు శ్రీ లను ఆశీర్వదించిన

### –ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని గువ్వలగూడెం గ్రామంలో వంగూరి నాగేశ్వరరావు( లేటు) వెంకట నరసమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు వంగూరి మధు – మధు శ్రీ వివాహ వివాహ కార్యక్రమానికి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ మాట్లాడుతూ... నూతనంగా జతపరచబడిన నూతన దంపతులను దేవుడు చల్లగా చూడాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కుటుంబమని అన్నారు. నూతన దంపతులు తోటి వారికి ఆదర్శవంతంగా నిలిచే విధంగా కొనసాగాలని కోరుకున్నారు. నూతన దంపతులను ఆశీర్వదించిన వారిలో చిర్రా రవి,పగిడి కత్తుల ఇదయ్య, తోళ్ళ వెంకన్న,కోలికపొంగు వెంకట రాములు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి బాబు,మాదాసు వెంకన్న,వంగూరి మహేశ్వరరావు,వివిధ పార్టీల నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం బడిబాటలో కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నంద్రు. వెంకటేశ్వర ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, త్రివేణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, అంగన్వాడి టీచర్లు అక్కమ్మ, లక్ష్మి, గ్రామ దీపికలు మహాలక్ష్మి, విజయమ్మ, కుమారి, పిల్లల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ ఆర్డర్స్ అందజేత

### –షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న కార్పొరేట్ కళాశాలల ప్రవేశానికి సంబంధించి 2025-26 సంవత్సరానికి మొదటి విడతగా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసి అలాట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి విడతలో94 మంది ఎంపిక కాగా మొదటి రోజు 64 మంది విద్యార్థులు హాజరు అవ్వడం జరిగింది. మొదటి విడత నందు ఎంపిక కాబడి ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కి హాజరు కాలేకపోయిన విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు సండ్ర



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 13 :**

అనారోగ్యంతో చికిత్స పొందుతూ అకాల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు శుక్రవారం మాదాపూర్ లోని మాగంటి గోపినాథ్ నివాసంలో శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు గోపినాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలనిసండ్ర పూజలు చేశారు.

# జిల్లాలో రూ.50లక్షలతో భవిత కేంద్రాలను సుందరీకరణ చేస్తాం

**-బడిబాట ద్వారా పిల్లల నమోదు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి**

**-జిల్లాలో 59 పాఠశాలలో ఇంకా పిల్లలు చేరని పాఠశాలలు ఉన్నాయి**

**-పాఠశాలలను తనిఖీ చేసిన సీఎంఓ వై.రాజశేఖర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఉన్న భవిత కేంద్రాలను సుందరీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంవో వై.రాజశేఖర్ అన్నారు. మండలం లోని మంద్రాజుపల్లి, నేలకొండపల్లి,బోదులబండ ప్రభుత్వ పాఠశాలలు, సింగారెడ్డి పాలెం లోని భవిత కేంద్రం ను శుక్రవారం తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి ని పరిశీలించారు. బడిబాట కార్యక్రమం గురించి స్థానిక ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ...జిల్లాలో 22 భవిత కేంద్రాలు ఉండగా..వాటిలో 8 -మండలాలలో పక్కా భవనాలు ఉన్నట్లు తెలిపారు.పక్కా భవనాల మరమ్మతులకు రూ.50 లక్షలతో చేపటనున్నట్లు తెలిపారు.భవిత కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు ఇంటి వద్ద నుండి కేంద్రాలకు తీసుకురావడం తీసుకుపోవడం కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా డేటా కోసం సర్వే చేస్తున్నట్లు తెలిపారు. భవిత కేంద్రాలకు మెటీరియల్ చేర్చినట్లు తెలిపారు. కేంద్రాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కేంద్రాలలో పని చేసే ఐ ఈ ఆర్ పి మొత్తం 42 మందికి గాను 13 మంది మాత్రమే ఉన్నారని మిగతా ఖాళీలను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీకి అవసరమైన వైద్యులను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. బడిబాట ద్వారా 1216 పాఠశాలలో



ఇప్పటివరకు 3,985 అంది విద్యార్థులను చేర్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 59 పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా శారాలన్నీ పాఠశాలలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటిలో పది పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించ ునున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏకరూప దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య భోజనంను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి. బి.చలపతిరావు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తొర్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జనప్రియ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కేక్ ను కట్ చేసి నిమ్మ తోట జనప్రియ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల నాయకులు సాధం కొండలు, మరీదు శ్రీను, భద్రు నాయక్, నవీన్, నర్సయ్య శాస్త్రి, గంగుల శీను, జట్టం పుల్లయ్య పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# భీమాపై అవగాహన కార్యక్రమం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**




ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ధంసలాపురం రామన్నపేట తదితర మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో నివసించే వారికి ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది నిర్వహించారు. ప్రాపర్టీ, నాన్ ప్రాపర్టీ టాక్స్ ప్రాపర్టీ, నాన్ ప్రాపర్టీ ఇన్సూరెన్స్ ప్రాపర్టీ నాన్ ప్రాపర్టీ ఎసెట్‌స్టాక్ ఎసెట్స్,వెహికల్ ఇన్సూరెన్స్, ఇలాంటి వాటికి ఏ ఏ డాక్యుమెంట్ అవసరము,ఏ ఏ రకాల ఇన్సూరెన్స్ ఉన్నాయి వాటిపై ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీచే అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది మరియు డివిజన్ కార్పొరేటర్ నాయకులు పాల్గొన్నారుప్లాస్టిక్ వినియోగిస్తున్నందుకు జరిమానా. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని కొత్త బస్టాండ్ లోని దుకాణదారులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగిస్తున్నందుకు మున్సిపల్ అధికారులు పట్టుకొని సీజ్ చేసి వారికి 2000 రూపాయల జరిమానా విధించారు

# దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు

**-టీడీ జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోరకు క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు టీడీ జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దివ్యాంగుల కోరకు అందించే ఉపకరణాల కు సంబంధించిన జీవో 89 లో కొన్ని మార్పులు చేయాలని కోరారు.దీని వలన దివ్యాంగులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఉపకరణాల కోసం వివిధ సర్టిఫికెట్లు అడుగుతున్నారని అన్నారు.దివ్యాంగులు లాయర్ అఫిడవిట్ తీసుకోవటం చాలా కష్టంగా ఉందని అన్నారు. ఆధార్కార్డు,సదరం సర్టిఫికెట్ ను కొలవానం గా తీసుకోవాలని సూచించారు .వెంటనే ఉపకరణాలను అందించాలని కోరారు.



కదలలేని వినలేని పరిస్థితులలో ఉన్నవారు ఎలా సర్టిఫికెట్ను ఎలా తీసుకొస్తారని అన్నారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఆందోళన తీవ్రతలు చేస్తామని హెబరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను మర్యాదపూర్వకంగా కలిశారు

**-ఏదులపురం మున్సిపాలిటీ కమిషనర్ అళ శ్రీనివాస్ రెడ్డి, మరియు తాసిల్దార్ రాంప్రసాద్.**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

శుక్రవారం ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ ని మర్యాదపూర్వకముగా ఏదూలపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మరియు తాసిల్దార్ రాంప్రసాద్, అధికారులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరినారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పూల మొక్కతో మున్సిపల్ కమిషనర్ అళ్ల శ్రీనివాసరెడ్డి బహుకరించారు, తదితరులు పాల్గొన్నారు.ఏదూలాపురంలోని తరని హాట్ వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, -బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -13:**



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు.2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.